క్లుప్తంగా

మండల స్పెషల్ ఆఫీసర్‌గా తుల రవి



ములుగు రూరల్: జిల్లా ఎస్సీ కార్పొరేషన్ జిల్లా అధికారి, జిల్లా యువజన క్రీడల ఇన్‌చార్జ్ అధికారి తుల రవిని మల్లంపల్లి మండల స్పెషల్ ఆఫీసర్‌గా కలెక్టర్ టీఎస్ దివాకర నియమించారు. ఈ మేరకు శుక్రవారం తుల రవి మండల స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. మల్లంపల్లి మండలంలోని గ్రామ పంచాయతీల పనితీరు, అభివృద్ధి పనుల పర్యవేక్షణ చేయనున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



ములుగు: జాతీయ మానవహక్కుల కమిటీ (ఎన్‌హెచ్‌ఆర్సీ) రాష్ట్ర కమిటీ క్యాలెండర్‌ను కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ దివాకర టీఎస్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఆర్సీ భారత రాజ్యాంగ చట్టాలను అనుసరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుండడం అభినందనీయం అని అన్నారు. అనంతరం జిల్లా రవాణాశాఖ అధికారి(ఆర్టీఓ) శ్రీనివాస్ చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్సీ జిల్లా అధ్యక్షుడు పెట్టెం రాజు, ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పోరిక రవీందర్, హరికృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ రవి, అధికార ప్రతినిధి కట్టయ్యయాదవ్, ఆయా మండలాల అధ్యక్షులు రవి, రాము, రాజు, రమేష్, శ్యాం, కోమల, మల్లయ్య, లతాప్రేమ్‌సాగర్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



ఏటూరునాగారం: కస్తూరిబా గాంధీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని పీఆర్టీయూ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మన్నె చంద్రయ్య, జాక్టో నాయకులు ఎస్టీయూ మండల అధ్యక్షుడు వీరభద్రం, కస్తూరిబా గాంధీ ప్రత్యేక అధికారి అరుణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూరిబాగాంధీ పాఠశాల ఆవరణలో పీఆర్టీయూ తెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ.. ఆర్‌వీఎం ఉద్యోగులు, కస్తూరిబాగాంధీ ఉపాధ్యాయులు నెల రోజులు సమ్మె చేసినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఉపాధి' ఉద్యోగుల పెన్‌డౌన్



వాజేడు: పే స్కేల్ ప్రకటించాలని పెండింగ్ వేతనాలను వెంటనే ఇవ్వాలని కోరుతూ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది శుక్రవారం పెన్ డౌన్, షట్ డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు విధులకు హాజరై పెన్‌డౌన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీఓ రాజు, స్వప్న తదితరు లు ఉన్నారు.

భక్తుల మొక్కులు



కన్నాయిగూడెం: మండలంలోని ఐలాపుర్‌లో సమ్మక్క–సారలమ్మలకు భక్తులు మొక్కులు సమర్పించుకుంటున్నారు. ఫిబ్రవరి 12 నుంచి ప్రారంభం కానున్న మిని జాతరకు ముందస్తుగా భక్తులు మొక్కులు వచ్చి దీవెనలు పొందుతున్నారు.

సన్మానం



మంగపేట: మండలంలోని కోమటిపల్లి పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కొనుకుంట సతీష్‌కుమార్, దోమెడ పాఠశాల హెచ్ఎం కోమండల రామిరెడ్డి ఉద్యోగ విరమణ పొందారు. దీంతో వారికి ఆయా పాఠశాలల్లో సన్మాన కార్యక్రమం నిర్వహించగా ఎంఈఓ పొదెం మేనక ముఖ్య అతిథిగా హాజరై వారిని సన్మానించారు. కార్యక్రమంలో రాజుపేట కాంప్లెక్స్ హెచ్ఎం బానోతు బాలాజి, పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ అధ్యక్షుడు చందా భద్రయ్య, ఉపాధ్యాయులు సారయ్య, కృష్ణమూర్తి, మద్దెల నాగేశ్వర్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అందని గుడ్డు

- పాఠశాలలో నాణ్యతలేని భోజనంతో ఇబ్బందులు

వెంకటాపురం(ఎం): విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్న ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికుల నిర్లక్ష్యంతో అందని ద్రాక్షగానే మారుతోంది. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో నెలకు నాలుగు నుంచి రెండు సార్లు మాత్రమే గుడ్డు అందిస్తున్నారని విద్యార్థులు తెలుపుతున్నారు. వారానికి మూడు రోజుల చొప్పున నెలకు 12 రోజుల పాటు విద్యార్థులకు కోడిగుడ్డును అందించాలి. కాని గత డిసెంబర్ నెలలో నాలుగు సార్లు, జనవరి నెలలో రెండు సార్లు మాత్రమే కోడిగుడ్డు అందించినట్లు విద్యార్థులు తెలిపారు. రికార్డుల్లో మాత్రం విద్యార్థులకు కోడిగుడ్డు అందిస్తున్నట్లు సంబంధిత పాఠశాలల హెచ్ఎంలు బిల్లులు చేస్తుండడం గమనార్హం. అంతే కాకుండా భోజనం సరిపడ పెట్టకపోవడంతో అర్ధాకలితో విద్యార్థులు అలమటిస్తున్నారు. కూరలు బాగా లేకపోతుండడంతో ఇంటివద్ద నుంచి వెంట తీసుకవెళ్తున్నారు. డైనింగ్ హాల్‌లో ఫర్నీచర్ లేకపోవడంతో విద్యార్థులు నేలపై కూర్చొని భోజనం చేస్తున్నారు. కాగా, శుక్రవారం విద్యార్థులు సరిపడ తినకముందే పాఠశాలలో భోజనం అయిపోంది. పాఠశాలలో రోజు ఇదే పరిస్థితి. కాగా, కోడిగుడ్డు విషయమై ఎంఈఓ ప్రభాకర్‌ను వివరణ కోరగా కొన్ని పాఠశాలలో కోడి గుడ్డు పెట్టకపోయినప్పటికీ, విద్యార్థులకు కోడి గుడ్డు పెట్టినట్లు ఎంఆర్‌సీకి బిల్లులు పంపారని వాటిపై క్రాస్‌చెక్ చేస్తున్నామని వెల్లడించారు. కోడి గుడ్డు అందించిన నిర్వాహకులకు మాత్రమే బిల్లుల చెల్లింపు ఉంటుందన్నారు.



వెంకటాపురం(ఎం)లోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న నిర్వాహకులు



ఇంటి వద్ద నుంచి కూర తీసుకొచ్చిన విద్యార్థిని



విద్యార్థులు తినకుండానే ఖాళీ అయిన అన్నం గంజు

పౌష్టికాహారం అందించాలి

- సీడీపీఓ ప్రేమలత

కన్నాయిగూడెం: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులకు అందించాలని సీడీపీఓ ప్రేమలత అన్నారు. శుక్రవారం మండలంలోని తుపాకులగూడెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లతో సీడీపీఓ ప్రేమలత సెక్టార్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. పిల్లలకు రోజువారి కార్యక్రమాలకు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించారు. అంగన్‌వాడీ పిల్లలకు ఏక దుస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పుష్పవతితో పాటు తదితరులు పాల్గొన్నారు.



దుస్తులను పంపిణీ చేస్తున్న సీడీపీఓ ప్రేమలత

పాటతో ఉద్యమానికి ఊపిరి పోసిన గద్దర్

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: పాటలతో గద్దర్ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశాడని, సమాజంలో ఉన్న అసమానతలు, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడిన గొంతుక గద్దర్ అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం గద్దర్ జయంతి సందర్భంగా భూపాలపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గద్దర్ జయంతిని ప్రజా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు, ఆయన పేరుతో అవార్డు నెలకొల్పి ప్రతి ఏటా కవులు, కళాకారులు, సినీ ప్రముఖులకు ప్రదానం చేయాలని నిర్ణయించదని తెలిపారు. భూపాలపల్లి మంజూరునగర్ సెంటర్లో గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కవులు,కళాకారులు , కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



గద్దర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

చదువుతోనే ఉజ్వల భవిష్యత్



నోట్‌బుక్స్ అందజేస్తున్న ఎస్సై తాజొద్దీన్

- ఎస్సై తాజొద్దీన్

ఏటూరునాగారం: విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎస్సై తాజొద్దీన్ అన్నారు. శుక్రవారం మండలంలోని సంద్రగూడెం గొత్తికోయ గూడెంలోని చిన్నారులకు నోటు బుక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గూడెంలోకి కొత్త వ్యక్తులు వస్తే సాయం చేయొద్దని అన్నారు. చదువు అనేది ఒక నిచ్చెన లాంటిది మనం ఎంత చదివి ముందుకు వెళ్తుంటే అంత పైకి మనల్ని తీసుకెళ్తుందని వివరించారు. చదువుకునే విద్యార్థులకు పోలీస్‌శాఖ సాయం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కుష్ఠువ్యాధిపై అవగాహన అవసరం



చుంచుపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



వాజేడు: పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



ఏటూరునాగారం: అవగాహన కల్పిస్తున్న ప్రణీత్‌కుమార్

- వైద్యాధికారి ప్రణీత్‌కుమార్

ఏటూరునాగారం: కుష్ఠువ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని కొండాయి వైద్యాధికారి ప్రణీత్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొండాయి గ్రామంలో అవగాహన కల్పించారు. కుష్ఠ వ్యాధి నివారణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వ్యక్తుల శరీరంపై గోదుమ రంగు మచ్చ, స్పర్శ లేకుండా ఉండడం వంటి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలన్నారు. ఆశ కార్యకర్త సునీత తదితరులు ఉన్నారు.

వాజేడు: మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్లో శుక్రవారం విద్యార్థినులకు వైద్యాధికారి మధుకర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలను నిర్వహించారు. అనంతరం కుష్ఠ వ్యాధిపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతిర్మయ్, వార్డెన్ తిరుపతమ్మ, వైద్య సిబ్బంది కోటిరెడ్డి, చిన్న వెంకటేశ్వర్లు, శేఖర్, ఆశ కార్యకర్త లక్ష్మి తదితరులు ఉన్నారు.

మంగపేట: మండలంలోని చుంచుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి చిన్నపెల్లి యమున ఆధ్వర్యంలో కుష్ఠ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా చుంచుపల్లిలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. చుంచుపల్లి గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినులకు కుష్ఠ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి పద్మ, ఏఎన్‌ఎం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సైన్స్‌పై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలి

- ఎంఈఓ వెంకటేశ్వర్లు

వాజేడు: విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలని ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వర్లు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనందరావు అన్నారు. ఉన్నత పాఠశాలలో మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పరీక్షలను భౌతిక, రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు శుక్రవారం ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో స్వరూప్ సింగ్, ఆనంద్, రవి కుమార్, కుమార్‌బాబు, రాజేష్, రోజారాణి, నాగలక్ష్మి, వెంకటేశ్వర్లు, నర్సింగరావు, ఈశ్వర్ రావు తదితరులు ఉన్నారు.



ప్రతిభ చాటిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఆర్థికసాయం



పరామర్శిస్తున్న నాయకులు

ఏటూరునాగారం: మండలంలోని మల్యాల ఆశ్రమ పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న గొత్తికోయ గూడేనికి చెందిన ఎట్టి బూదేష్ ప్రమాదవశాత్తు చలిమంటల్లో పడి రెండు కాళ్లకు గాయాలు అయ్యాయి. దీంతో సామాజిక ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు, నాయకులు శుక్రవారం పరామర్శించారు. జిల్లా కార్యదర్శి దేవేందర్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింగరావు, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య, తెలంగాణ రవాణా ఆర్టీఏ డైరెక్టర్, బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు వసంత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ములుగు రూరల్: మండలంలోని దేవగిరిపట్నం గ్రామానికి చెందిన సీతరామమ్మ అనారోగ్యంతో చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని మాజీ జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి శుక్రవారం పరామర్శించారు. అనంతరం కాశిందేవిపేట గ్రామానికి చెందిన మహ్మద్ సర్వర్ ఇనీయా మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె వెంట ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు పోరిక విజయ్‌రాంనాయక్, మాదం సాగర్ ఉన్నారు.

మంగపేట: మండలంలోని దోమెడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఎండి సర్ధార్(35) అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బడే నాగజ్యోతి శుక్రవారం పరామర్శించారు. ఆమె వెంట మండల ప్రధాన కార్యదర్శి గుడేటి రాజుయాదవ్, నాయకులు తిరుపతి, లక్ష్మయ్య, పూజారి శ్రీనివాస్, బాబూరావు, మేకల పుల్లయ్య, సాంబులు, శ్రీహరి, సిద్ధు, సతీష్, ప్రసాద్ ఉన్నారు.



మంగపేట: పరామర్శిస్తున్న నాగజ్యోతి

హేమాచల ఆలయ అభివృద్ధికి కృషి

- ఈఓ సత్యనారాయణ

మంగపేట: మండలంలోని శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ప్రధానార్చకులు కైంకర్యం రాఘవాచార్యులు ఆలయ అభివృద్ధికి కృషి చేశారని ఈఓ సత్యనారాయణ అన్నారు. కైంకర్యం రాఘవాచార్యులు ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా శుక్రవారం ఆలయ ఆవరణలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, సిబ్బంది రాఘవాచార్యులు–లక్ష్మి దంపతులను ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ముక్కామల శేఖర్ శర్మ, ఆలయ పరిచారికలు కారంపుడి పవన్‌కుమార్ ఆచార్యులు, ఏడునూతు ఈశ్వర్‌చంద్ రామానుజం, ఆలయ సీనియర్ అసిస్టెంట్ సీతారామయ్య, రికార్డు అసిస్టెంట్ గోను లక్ష్మీనారాయణ, శివరాజు శేషు, సిబ్బంది నూతుల కంటి అజయ్, దుడ్డి నర్సింహారావు, గుంజ సరోజన, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న ఈఓ సత్యనారాయణ

మిరప తోటల పరిశీలన

చిట్యాల: మండలంలోని చల్లగరిగ గ్రామంలోని మిరప తోటలను భూపాలపల్లి డివిజన్ ఉద్యాన శాఖ అధికారి ఎడ్ల సునీల్‌కుమార్, మండల వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన రైతులు ఓ కంపెనికి చెందిన మిరప విత్తనాలు కొనుగోలు చేసి పంట వేసిన తరువాత కాతపూత సరిగా రావడం లేదని రెండు రోజుల క్రితం వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన రావుల సురేష్, దూదిపాల బుచ్చిరెడ్డి, జయపాల్‌రెడ్డిలకు చెందిన మిరప తోటలను పరిశీలించినట్లు తెలిపారు. మిరప తోటలో ప్రస్తుతం ఉన్న పరిస్థితిని జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే శాస్త్రవేత్తలను క్షేత్రస్థాయిలో సందర్శించే విధంగా నివేదిక ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమణకుమార్, రైతులు దుబాసి నర్సయ్య, సమ్మిరెడ్డి, సామాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మిరప తోటను పరిశీలిస్తున్న అధికారులు

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



మాట్లాడుతున్న ఎస్సై తమాషారెడ్డి

కాళేశ్వరం: రోడ్డు భద్రత నియమాలు పాటించాలని కాళేశ్వరం ఎస్సై తమాషారెడ్డి తెలిపారు. శుక్రవారం కాళేశ్వరం పోలీసుస్టేషన్‌లో ఆటోడ్రైవర్లతో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాలతో కాళేశ్వరం ఆటో యూనియన్ సభ్యులతో రోడ్డు భద్రతకు సంబంధించిన నియమాలను వివరించారు. ఈ కార్యక్రమయంలో ఆటో డ్రైవర్లు, పోలీసు సిబ్బంది పోలీస్ స్టేషన్ నుంచి కాళేశ్వరం బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.

'చలో వరంగల్' పోస్టర్ ఆవిష్కరణ

కాటారం: బీసీ కుల సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 2న వరంగల్‌లో నిర్వహించనున్న బీసీ రాజకీయ యుద్ధభేరికి బీసీ కులస్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని బీసీ సంఘాల నాయకులు సంపత్, విజ్జగిరి సమ్మయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలోబీసీ కుల సంఘాల నాయకులతో కలిసి హలో బీసీ–చలో వరంగల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంతో పాటు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలన్నారు. బీసీల రక్షణ కోసం అట్రాసిటీ చట్టం తీసుకురావాలని, బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రి ఎంబర్స్‌మెంట్ చెల్లించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం నిర్వహించనున్న బీసీ యుద్ధబేరికి తరలివచ్చి ఐక్యతను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు దబ్బెట రాజేశ్, శంకర్‌గౌడ్, వెంకట్రాజం, చీమల రాజు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

కాటారం: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ నాగరాజు శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీటి, ర్యాంపు సౌకర్యాలపై ఆరా తీశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. నయాబ్ తహసీల్దార్ రామ్మోహన్, గిర్దవరి వెంకన్న, పాఠశాల హెచ్ఎం ఉమారాణి, సిబ్బంది ఉన్నారు.



వాజేడులో కురుస్తున్న మంచు



మంచు దుప్పటిలో మన్యం

మన్యంలో శుక్రవారం పొగమంచు పరుచుకుంది. తెల్లవారు జాము నుంచే పొగమంచు కమ్ముకోవడంతో రహదారులు కనిపించని పరిస్థితి నెలకొంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం 10గంటల తర్వాత సూర్యుడు మంచుపొరల నుంచి నెమ్మదిగా ఉదయించాడు. – వాజేడు



పొగమంచులో నుంచి ఉదయిస్తున్న సూర్యుడు